వైభవంగా ధ్వజావరోహణం

8లో


# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 4, మార్చి 2025 8 పేజీలు

### ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతి ఇంటికి ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలి
- చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

**విశాలాంధ్ర-చిత్తూరు:** ఔత్సాహిక పారి శ్రామిక వేత్తలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోండని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం చిత్తూరు సంతపేట ఆర్ఆర్ గార్డెన్ నందు యూనియన్ బ్యాంక్ ఎం ఎస్ఎంఈ మెగా ఔట్ రీచ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ యూనియన్ బ్యాంక్ ఎండి సీఈఓ మణి మేఖలైలు విచ్చేసారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ. చిత్తూరు జిల్లా అభివృద్ధిలో భాగంగా ఎం ఎస్ ఎం ఈ ఔట్రీచ్ కార్యక్రమమునిర్వహిస్తున్నామని, ఇందుకు కారణమైన ఎండి సీఈఓకి ధన్యవాదములు తెలిపారు. ఇదివరకే జిల్లాలో ఎంఎస్ఎంఈ కి సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించామని, అందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎటువంటి పథకాలు ఉన్నాయో ప్రజలకు తెలిపి వాటిని పొందే విధంగా చర్యలు చేపట్టామని, జిల్లా లోని గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంచేందుకు ప్రతి మండలానికి ఒకరు చొప్పున 31 మంది కోఆర్డినేటర్ లని నియమించడం జరిగిందని, దీనివల్ల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఎం ఎస్ ఎం ఈ పథకాలపై అవగాహన వస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 1000 అప్లికేషన్లు రావడం జరిగిందని, ఇప్పటివరకు జిల్లాలో డిఐసి, కెవిఐసి కి సంబంధించి అప్లికేషన్లు రావడం జరిగిందని, ఎంఎస్ఎంఈ కి సంబంధించిజిల్లాలో బ్యాంకుల ద్వారా రుణాలు తక్కువగా అందుతున్నాయని దీనికి కారణం వారికి సివిల్ స్కోర్ లేకపోవడమేనని, సిబిల్ స్కోర్ తనిఖీ లేకుండా లబ్ధిదారులకు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఎండి సీఈఓని, ఎల్డిఎం లను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్త తయారు చేయడమేనని తెలిపారు. జిల్లాలో సుమారు నాలుగు లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, చాలావరకు ఉపాధి కొరకు పక్క రాష్ట్రాలైన చెన్నై బెంగళూరుకు వలస వెళ్లాల్సి వస్తుందని, ఎంఎస్ఎంఈ లాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల వారికి వారి సొంత గ్రామాల్లోనే ఉపాధి ఏర్పరచుకోవచ్చన్నారు. ఉపాధి

2లో

### సాయి నగర్ రెసిడెన్షియల్ ఏరియాలో

# బ్రాందీ షాపులు పెట్టొద్దు

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

**విశాలాంధ్ర-తిరుపతి:** తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ గ్రామపంచాయతీ రెసిడెన్షియల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేయదలచిన బ్రాందీ షాపును తక్షణమే నిలుపదలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. తిరుపతి శ్రీ పద్మావతి బైరాగి పట్టెడ రోడ్డు నుండి అవిలాలకు పోయే దారిలో రెసిడెన్షియల్ ఏరియాలో మధ్య బ్రాందీ షాప్ పెట్టడాన్ని సాయి నగర్ గ్రామ ప్రజలు హాస్టల్లో నివాసం ఉంటున్న ప్రాంతంలో బ్రాందీ షాప్ ఉంచరాదని జిల్లా అధికారులకు సిపిఐ బృందం అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ తిరుపతి రూరల్ సాయి నగర్ గ్రామపంచాయతీలో తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు పనిచేసే విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివాసం ఉంటున్నారని అదే పద్ధతు లలో ఓ పక్క 50వేల మంది పైగా

6లో

# ఆప్కాస్‌ను కొనసాగించాలి

- మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా
- మాట నిలబెట్టుకోండి మంచి ప్రభుత్వం అనిపించు కొండి - ఎన్ డి రవి

**విశాలాంధ్ర-తిరుపతి:** తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా 26 జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో భాగంగా తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఎన్డి రవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పాలన సాగించి తొమ్మిది నెలలు కావస్తోందని మాట తప్పకుండా మంచి ప్రభుత్వం అనిపించుకోవాలి అంటే ఆప్కాసును కొనసాగించాలని మునిసిపల్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కనీస వేతనం 32 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అలాకాకుండా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో ఆప్కాస్‌ను రద్దు చేయాలని కార్మికుల జీతభత్యాలు వేరే ఏజెన్సీలకు ఇవ్వాలని ఆలోచిస్తున్నట్లుగా పత్రికలలో ప్రకటనలు వస్తున్నాయని దీనిపై మునిసిపల్ వర్కర్స్ ఆప్కాస్‌లో ఉన్న లక్షలాదిమంది కార్మికులు భయాందోళనలో ఉన్నారని వీరికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం మీనమేశాలు లెక్కవేస్తూ మౌనం వహించడం సరైంది కాదని వారు అన్నారు. మునిసిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాల చెల్లింపు పలువుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత అమలు నగరపాలక సంస్థలే చూడాలని ప్రైవేట్ కంపెనీలకు ఔట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాల కాలంగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ మరియు మూడు డ్యూయల్ వెంటనే విడుదల చేయాలని జనాభా ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను పెంచాలని కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా వెంటనే జీవోలు ఇవ్వాలని చనిపోయిన మరియు రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు అమలు చేయాలని ఇల్లు లేని కార్మికులందరికీ ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కలుసుకోవడానికి రుణ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 32000 ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారుఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ మనీ, జాన్, ఎం.శివ కేవై.రాజా ఏ.బాబు వెంకటేష్, సురేష్ పి.దొరస్వామి, మదన్మోహన్, ఇందుమతి, వంశీ, ఉమాపతి, గుర్రప్ప, హరి, బాలాజీ తదితరులు పాల్గన్నారు.

## కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికుల ధర్నా

**విశాలాంధ్ర-చిత్తూరు:** మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపు ప్రైవెట్ ఎజెన్సీ లకు అప్పజెప్పద్దు మున్సిపల్ డిపార్ట్మెంట్లో పనిచేయు శానిటేషన్ కార్మికులు మరణించిన కార్మికులకు వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్మికుల సమస్యలపై చిత్తూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడతూ గత ప్రభుత్వం ఆప్కాస్ను రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులందరినీ ఆప్కాస్‌లో చేర్చడం జరిగింది. కానీ ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం ఆప్కాసన రద్దు చేస్తామని ప్రకటించడం జరిగింది. ఆప్కాసుని రద్దు చేసి కూటమి ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలకు మున్సిపల్ కార్మికులను బదలాయించడాని మానుకోవాలని కోరుతూ ఆప్కాస్‌ని కొనసాగించాలని డిమాండ్

2లో

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)** ఏర్పరచుకోవడమే కాకుండా మరికొందరికి ఉపాధి అందించే విధంగా చేయవచ్చన్నారు,పాడి పరిశ్రమ, ఉద్యానవన రంగాలలో అవకాశాలు ఎక్కువగా కలవన్నారు. జిల్లాలో ఉద్యాన, వ్యవసాయ శాఖలకు ఈ రుణాలు ఇవ్వడం ద్వారా జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని, ఇలా ఎంఎస్ఎంఈ ద్వారానే కాకుండా ముద్ర, పీఎం విశ్వకర్మ యోజన రుణాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, రుణాలు పొందడంలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని ఇలా చేయడం వల్ల త్వరగా రుణాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో 20 లక్షల జనాభా కలదని,తెలంగాణ, గుజరాత్ మహారాష్ట్రలతో పోలిస్తే ప్రజల ఆదాయం తక్కువగా ఉన్నదని దీని పెంపుదలకు కృషి చేయాలన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ, ఉద్యాన శాఖల ద్వారా ఎక్కువ ఆదాయం లభిస్తుందని ఈ రంగాలలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టి ఆదాయ వనరుగా మార్చుకునేందుకు ఎక్కువ అవకాశాలు కలవని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఈ రంగాలలో వ్యాపార నిర్వహణకు అవసరమైన ఆలోచనలు ఉన్నప్పటికీ బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు సిబిల్ కోడ్ ద్వారా ఇబ్బందులు పడుతున్నారని ఈ అంశంపై బ్యాంకులు ఆలోచించి వారి ఆదాయ మార్గాలను పెంచేందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎంఎస్ఎంఈలు పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో ఆదాయ వనరులు పెరిగేందుకు ఎక్కువ అవకాశం కలవని ఆ దిశగా కృషి చేయాలన్నారు. యూనియన్ బ్యాంక్ ఎండి సీఈవో మాట్లాడుతూ చిన్న మధ్య తరహా వ్యాపారాలను ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఈ ఔట్ రీచ్ క్యాంపెయిన్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరులో ముందున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు జిల్లా కలెక్టర్ వారిని యూనియన్ బ్యాంక్ ఎండి, తన అధికారులు సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెగా ఎంఎస్ఎంఈలో భాగంగా ముద్రా రుణాలు, లక్ పత్ దీదీ, బ్యాంకు లింకేజి రుణాలు సంబంధించి మెగా చెక్కులను చిత్తూరు పార్లమెంటు సభ్యులు జిల్లా కలెక్టర్ ఎండి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ భాస్కర్ రావు, సంబంధిత అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికుల ధర్నా

**(మొదటి పేజీ తరువాయి)** చేశారు. అర్హులైన సీనియారిటీ కలిగి ఉన్న అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ మరియు మూడు డీఏలు సత్వరం విడుదల చేయాలని కోరారు. మున్సిపాలిటీలో పని చేస్తూ కార్మికులు మరణించడం జరిగింది. ఆ కార్మిక కుటుంబాలకు రావలసిన పిఎఫ్ డబ్బులు గానీ పెన్షన్లు గాని ఇంతవరకు వాళ్ళ కుటుంబాలకు చేరలేదు. ప్రతి నెల ఈఎస్ఐ డబ్బులు వసూలు చేసినప్పటికీ కొన్ని మున్సిపాలిటీల్లో ఈఎస్ఐ కార్డు ఇవ్వలేదు. కార్మికులకు ఉచిత వైద్యము చేసుకునే విధంగా వెంటనే ఈఎస్ఐ కార్డులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కార్మికుల సాంఘిక సంక్షేమ దృష్ట్యా వెంటనే పిఎఫ్ ఈఎస్ఐ పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించి కార్మికుల బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన శానిటేషన్ కార్మికుల సంఖ్యను పెంచాలని, మున్సిపల్ కార్మికులకు పని భారం తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పైన ఉన్నది. రెగ్యులర్ ఉద్యోగ, కార్మికుల వలె ఔట్ సోర్సింగ్ ఉద్యోగ,కార్మికుల రిటర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. పై సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య,ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర, గోపీనాథ్, మణి, రమాదేవి, రఘు, లతా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వినాయక, శేఖర్, నాగరాజు, దొరస్వామి, చంద్ర, సురేష్ జయ శంకర్, సుగుణ, వినాయక, వరలక్ష్మి, బుల్లెమ్మ, మంగమ్మ ఈశ్వర్ సుకన్య జిల్లాలోని మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

### పిజిఆర్ఎస్‌కు 206 అర్జీలు

**విశాలాంధ్ర-చిత్తూరు:** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డి ఆర్ ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు,డిప్యూటీ కలెక్టర్లు లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డి ఆర్ ఓ.,ఆర్ డి ఓ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల కేసులో ముద్దాయి అరెస్ట్, రిమాండ్

**విశాలాంధ్ర-పుత్తూరు:** నారాయణ వనం మండలంలో గత నెల రెండు ఇళ్లల్లో జరిగిన దొంగతనాలకు కేసుల్లో పోలీసులు మొదలైన అరెస్టు చేసి దొంగతనం చేసిన ఆభరణాలను నగదును స్వాధీనం చేసుకున్నారు ఎస్సై కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ఓరుపేట గోపాల్ (26)ను సోమవారం ఉదయం అరెస్టు చేశారు. నారాయణవనం మండలం, జగనన్న కాలనీలో కాపురం ఉండు బి ఆర్ నవీన్ ప్రకాష్ తన ఇంటికి తాళం వేసుకొని ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 9 గంటలకు వెళ్లి తిరిగి రాత్రి 7 ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంటిలోని బీరువాను పగలగొట్టి 45 వేల రూపాయలు, రెండు జతలు బంగారు కమ్మలు - 06 గ్రాములు, బంగారు చెవి రింగులు రెండు -02 గ్రాములు, ముక్కుపుడక బంగారుది 01 గ్రాము, చిన్నపిల్లలు బంగారు ఉంగరాలు రెండు 04 గ్రాములు, వెండి మొలతాడు 120 గ్రాములు, వెండి కాలి గొలుసులు ఒక జత 60 గ్రాములు, రెండు వెండి గాజులు 90 గ్రాములు, గిల్ట్ నగలు, టైటానిక్ వాచ్ ఒకటి దొంగిలించుకొని పోయారు. నారాయణవనం టౌన్, తేరు వీధిలో కాపురం ఉండు అమరావతి అనే ఆమె తన అక్క కొడుకు నామకరణం కోసం ఇంటికి తాళంవేసుకొని వెళ్ళగా 17-02-2025 వతేదీ రాత్రి సుమారు 12 గంటలకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోని బీరువాను పగలగొట్టి ఒక బంగారు నక్లీస్ - 16 గ్రాములు, ఒక జత కమ్మలు 12 గ్రాములు, ఒక జత సాదా కమ్మలు 04 గ్రాములు మరియు ఒక బంగారు సాదా చైన్ 8 గ్రాములు మొత్తం 40 గ్రాములు బంగారు నగలు మరియు ఒక లక్ష రూపాయలు నగదు దొంగిలించుకొని పోయారు. ఈ దొంగతనాల గురించి వచ్చిన ఫిర్యాదులపై నారాయణవనం నందు కేసులు నమోదు చేసినారు. నారాయణవనం మండలంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలు గురించి తిరుపతి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఉత్తర్వు మేరకు పుత్తూరు డి.ఎస్.పి జి.రవికుమార్ ఆధ్వర్యంలో పుత్తూరు రూరల్ ఇన్స్పెక్టర్ జి.రవీంద్ర,నారాయణవనం ఎస్సై.రాజశేఖర్, క్రైమ్ సిబ్బంది. దాము, మోహన్, ఏఎస్ఐ జయరాం నాయక్, సిబ్బంది భాస్కర్, శ్రీనాద్, రాజేష్ బృందాలుగా విడిపోయి ఈ కేసులను చేదించడం జరిగింది. ఈ కేసులలో పుత్తూరు రూరల్ ఇన్స్పెక్టర్ .రవీంద్ర కు రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు .గోపాల్ అనే ముద్దాయిని ఈ దినం అనగా 03-03-2025వ తేదీ ఉదయం 11 గంటలు నారాయణవనం మండలం, పుత్తూరు ఉత్తుకోట బైపాస్ రోడ్డు, వైయస్సార్ సర్కిల్ వద్ద అరెస్ట్ చేయడమైంది. ముద్దాయి వద్ద నుండి పై కనిన కేసులకు సంబందించిన బంగారు నగలు మొత్తం 44 గ్రాములు, వెండి మొలత్రాడు సుమారు 120 గ్రాములు మరియు 80,000 రూపాయలు రికవరీ చేసి అతనిని రిమాండ్ నిమిత్తం తరలించడం అయినది.ఈ సందర్భంగా డి.ఎస్.పి జి రవికుమార్ మాట్లాడుతూ ఎవరైనా కుటుంబ సమేతంగా వేరే ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు సంబంధిత పోలీసుస్టేషన్లలోతెలియపరచాలని,అట్లా తెలియపరిస్తే లాక్ హౌస్ సిస్టం ద్వారా తాళంవేసిన ఇళ్లకు భద్రత కల్పిస్తామని సూచించడమైనది అయినది. అదే విధంగా తిరుపతి జిల్లా అంత కూడా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు గారి చొరవతో స్మార్ట్ లాక్స్ ను ప్రతి పోలీసు స్టేషన్ నందు అందుబాటులో ఉన్నందున అన్ని రకాల షాప్స్ కు, ఇండ్లకు మరియు గుడులకు వీటిని వినియోగిస్తే దొంగతనాలు జరగకుండా చూడవచ్చు అని తెలుపుతున్నాను. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని పుత్తూరు డిఎస్పి జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# పిజిఆర్ఎస్ అర్జీలకు గడువులోగా పరిష్కరించాలి

**ప్రజా వేదికకు వచ్చిన అర్జీలు 280**

**జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు**

**విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతూ, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని డిఆర్ఓ అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారితో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, రోజ్ మాండ్, శివ శంకర్ నాయక్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రశీదులు అందించారు.

**శాఖలవారీగా అర్జీల వివరాలు:** రెవెన్యూ -163, పంచాయతీరాజ్ -31, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -3, సివిల్ సప్లై - 6, హౌసింగ్ -2, సర్వే అండ్ ల్యాండ్స్ -10, పోలీస్ -16, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -11, ఫ్యామిలీ వెల్ఫేర్ -3, స్కూల్ ఎడ్యుకేషన్ -4, భూగర్భ గానుల శాఖ -2, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ -1, వాటర్ రిసోర్సెస్ -3, నేషనల్ హైవేస్ -3, ఎండోమెంట్ -1, అటవీ శాఖ -1, మెడికల్ ఎడ్యుకేషన్ -2, సర్వే -1, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ -2, ఎ పి టూరిజం -1, విద్యుత్ శాఖ -2, బి.సి. కార్పొరేషన్ -2, ఎపిఎస్ ఆర్టిసి -2, ఎక్సైజ్ శాఖ -4, ఆర్డబ్ల్యూ ఎస్ -1, కార్మిక సంక్షేమ శాఖ -1, ఐసిడిఎస్ -1, ఎపిఐఐసి -1 వెరసి మొత్తం 280 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు, జిల్లా అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు ఆదేశించారు.

## ఇంటి స్థలాలకు వినతి

**విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ:** నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని కనమనంబేడు గ్రామ భూ పోరాట కమిటీ సభ్యులు తహసిల్దార్ సుబ్రహ్మణ్యంకు విన్నవించుకున్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యం కు సోమవారం ఇంటి పట్టాల బువ్వ పంపిణీ సమస్య పరిష్కారం ఆలస్యానికి కారణం ఏమిటని భూ పోరాట కమిటీ సభ్యులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఎదుట ఉన్న 252, 253, 254, సర్వే నెంబర్లలోని స్థానికేతులు అనుభవంలో ఉన్న భూములను కనమనం బేడు గ్రామంలోని 177 మందికి దరఖాస్తులు అందించమన్నారు వాటిని పరిశీలించి ఈ 177 మందికి ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు, దీనిపై తహసిల్దార్ స్పందిస్తూ వీఆర్వో క్షేత్రస్థాయిలో పరిశీలించి, జిల్లా అధికారులకు నివేదిక అందించిన తర్వాత అర్హులైన వారికి కూటమి ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం, ఇంటి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. అప్పటివరకు వేచియుండాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, చింత పూడి రమణయ్య, ఉచ్చూరు దేవకుమార్, కొప్పుల షణ్ముగం, భూ పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కర్నూలు వైద్య కళాశాలకు వన్నె తెచ్చిన హిమబిందు

**విశాలాంధ్ర-చంద్రగిరి:** చంద్రగిరి మండలం పాకాల వారి పల్లికి చెందిన గుడి హిమబిందు కర్నూలు వైద్య కళాశాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి ఎండి పట్టా పుచ్చుకొని కర్నూలు వైద్య కళాశాలకు వన్నె తెచ్చారు. పాకాల వారి పల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గుడి చెంగల్ రాయలు, మహేశ్వరి దంపతుల కుమార్తె గుడి హిమబిందు కర్నూలు వైద్య కళాశాలలో పాతాలజీ విభాగంలో థియరీ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన గుడి హిమబిందు ఎం.డి కళాశాలకు వన్నె తేవడంతో ఆ కళాశాల అధ్యాపక బృందం ఆమెను అభినందించారు. హిమ బిందు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతాభినందులను తెలిపారు.

## ఎస్వీయూ గ్రంథాలయంలో పుస్తకోత్సవం ప్రారంభం

**విశాలాంధ్ర-తిరుపతి:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కేంద్రీయ గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయ సదస్సుశాల నందు పుస్తక ప్రదర్శన "పుస్తకోత్సవం"ను వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పుస్తకం ఒక నేస్తం" అనీ, ప్రస్తుతం పుస్తక పఠనం గగనం అయిపోయిందని,పుస్తక పఠనం జ్ఞానంతో పాటు,అనేక మానసిక రుగ్మతలను దూరం చేస్తుందన్నారు. కేంద్రీయ గ్రంథాలయాధిపతి ఆచార్య కొంగర సురేంద్ర బాబు మాట్లాడుతూ అనేక అధ్యయన పుస్తకాలు,దేశ విదేశాలలో లభించే పుస్తకాలనూ ప్రదర్శనశాలలో అందుబాటులో ఉన్నాయని,వాటిని వర్సిటీ విద్యార్థులు,అధ్యాపకులతో పాటు పుస్తక ప్రియులు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎన్ సి రాయుడు, అధ్యాపకులు డా.రంగనాథ్, డా.కిషోర్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

**తహసిల్దార్ సుబ్రహ్మణ్యం**

**విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ:** సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి తో పనిచేయాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రధాన శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఆర్డబ్ల్యుస్ శాఖ వారు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వేణుగోపాలపురం గ్రామపంచాయతీలోని సేలం వారి గృహాల నీటి సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు, రెవెన్యూ అధికారులు రీ సర్వే పై ఎప్పటికప్పటికి సమాచారం జిల్లా అధికారులు నివేదికలు అందించాలన్నారు. కూటమి ప్రభుత్వం జీవ ప్రకారం గ్రామాలలో ఇంటి స్థలం లేని వారిని గుర్తించి అర్హులైన వారికి గృహ నిర్మాణం మంజూరు చేసే విధంగా సర్వే చేయాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందే విధంగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు కూలీల శాతం పెంచాలన్నారు. స్మశానం రోడ్లు ఉపాధి నిధులు ద్వారా అభివృద్ధి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో విద్యాశాఖాధికారులు తనిఖీలు చేసి నాణ్యమైన భోజనం చేపట్టే విధంగా చర్య తీసుకోవాలన్నారు. ఉన్నత స్థాయి అధికారులు మండలంలో ఉన్న సమస్యలు పరిష్కారానికి సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మించల నల్లయ్య, విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రమణ్యం, వ్యవసాయ శాఖ అధికారి భారతి, వెలుగు ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

## వైభవం... కేడిగ వాహన సేవ

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 11వ రోజైన సోమవారం ఉదయం శివ, పార్వతులకు కేడిగ వాహన సేవ వైభవంగా నిర్వహించారు. మొదట అలంకార మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం కేడిగ వాహనంపై స్వామి, అమ్మవార్లను అధిష్టించి పురవీధుల్లో ఊరేగించారు. కేడిగ వాహనంపై పురవీధుల్లో ఊరేగుతున్న జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## టిటిడికి రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లు విరాళం

**విశాలాంధ్ర-తిరుమల కల్చరల్:** తిరుపతి ఏఎంఆర్డి బిల్డర్స్ ఎండిలు మారుతి నాయుడు, దేవేంద్ర నాయుడు సోమవారం రూ.2.28 లక్షలు విలువైన రెండు బజాజ్ ఎలక్ట్రిక్ స్కూటర్లు టిటిడికి విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట స్కూటర్లకు పూజలు నిర్వహించి డెప్యూటీ ఈవో లోకనాథంకు స్కూటర్ల తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ సుబ్రమణ్యం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్కు అమలపై ఉన్న శ్రద్ధ సంక్షేమంపై లేదు

**నగిరి మాజీ ఎమ్మెల్యే ఆర్కే రోజా**

**విశాలాంధ్ర-సత్యవేడు:** రాష్ట్రంలో రెడ్ బుక్కు అమలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి సంక్షేమంపై లేదని నగిరి మాజీ ఎమ్మెల్యే ఆర్కే రోజా స్పష్టం చేశారు. సోమవారం సత్యవేడు సబ్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న నగిరి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులను పలువురిని ఆమె మూలాఖత్లో పరామర్శించారు. ఈ సందర్భంగా సబ్ జైలు వెలుపల మీడియా సమావేశంలో ఆర్కే రోజా మాట్లాడుతూ నటుడు, రచయిత పోసానిపై అక్రమ కేసులు బనాయించడం తగదన్నారు. అయిదారు ఏళ్ల క్రితం పోసాని మాట్లాడిన మాటల వల్ల ఇప్పుడు మనోభావాలు దెబ్బతిన్నట్టు కేసులు నమోదు చేయడం న్యాయసమ్మతం కాదన్నారు. పైగా నగిరిలో వైఎస్ఆర్సిపి నాయకులపై హత్య, ఫోక్సో వంటి కేసులు నమోదు చేయడంలో పోలీసుల వ్యవహరించిన తీరుపై ఆమె మండిపడ్డారు. అధికార పార్టీ అక్రమాలను ప్రశ్నిస్తారన్న భయంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదన్నారు. కనీసం వైయస్ఆర్సీపీకి పబ్లిక్ అకౌంట్ కమిటీలో కూడా స్థానం కల్పించకపోవడం సభ సాంప్రదాయాలకు విరుద్ధమన్నారు. రాష్ట్రంలో టిడిపి పార్టీకి పోలీస్ అధికారులు వత్తాసు పలకడం సరికాదన్నారు. కేసుల నమోదులో పోలీసులు చట్ట పరిధిలో వ్యవహరించాలన్నారు. అంతకుముందు ఆర్కే రోజా నగిరి వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి సత్యవేడు సబ్ జైలుకు చేరుకున్నారు. రిమాండ్ ఖైదీలుగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు నిరంజన్ రెడ్డి, బెల్ట్ రమేష్, మస్తానమ్మ, పలని, గోవింద్ స్వామి, సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## శాస్త్రోక్తంగా వసంతోత్సవం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 11వ రోజైన సోమవారం వసంతోత్సవ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నూతన వధూవరులైన గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వసంతోత్సవ మండపంలో ఉంచారు. స్వామి, అమ్మవార్లకు క్షీర, నారికేళ, చందన, పంచామృత, నదీ పుణ్య జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అభిషేకాల అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపి కర్పూర హారతులు సమర్పించారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఇక మధ్యాహ్నం సూర్య పుష్కరిణి వద్ద త్రిశూల స్నానం చేయించారు. త్రిశూలానానికి శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి, స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగనేని చెంచయ్య నాయుడు, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఆలయ ఏఈఓ లు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నేడు పల్లకీ సేవ శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 12వ రోజైన మంగళవారం రాత్రి పల్లకీసేవ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శివ పార్వతులు పల్లకీల్లో పురవీధుల్లో ఊరేగనున్నారు.

## ప్రారంభమైన ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు



**విశాలాంధ్ర-సత్యవేడు:** సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా తొలి రోజు తెలుగు, తమిళం, సంస్కృతం పరీక్షలను విద్యార్థులు వ్రాయడం జరిగింది. పరీక్షలకు 274 మంది విద్యార్థులు హాజరు కావాల్సిందిగా 6 మంది గైర్హాజరు అయినట్టు పరీక్షల డిపార్ట్మెంట్ అధికారి జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. 10 గదులలో విద్యార్థులు పరీక్షలను రాశారు. ప్రతి గదిలోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఇంటర్ పరీక్షలు పగడ్బందీగా కొనసాగుతుంది. కాగా ఉదయం 9 గంటల ప్రారంభమైన పరీక్షలు 12 గంటలకు కొనసాగింది. పరీక్షల చీఫ్ రాజేష్ కుమార్ పర్యవేక్షణలో ఇంటర్ పరీక్షలు జరుగుతోంది. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, వైద్యం ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి మాస్ కాపీయింగుకు తావు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రామస్వామి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటైంది.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

**విశాలాంధ్ర-గూడూరు:** గూడూరు పట్టణంలోని ఐదు కేంద్రాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి విద్యార్థినీ విద్యార్థులను తనిఖీ చేసి పరీక్షా హాల్లోకి అనుమతించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మనోధైర్యాన్ని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**విశాలాంధ్ర-తిరుపతి:** ఈ నెల 14వ తేదీ పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. జనసైనికులు, యువకులు, వీరమహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరూ సభకు హాజరై దేశంలో కనివిని రీతిలో జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడంపై తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఇన్చార్జిలతో సన్నాహత సమావేశాన్ని పార్లమెంట్ సమన్వయ కర్త హోదాలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన నివాసంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ప్రతి నియోజకవర్గం నుంచి 300 మందికి తగ్గకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరు అయ్యే ల చూడాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే కొంతమంది నియోజకవర్గ ఇన్చార్జీలు ఐదు వందల మందిని సభకు తరలించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడంపై సన్నాహక సమావేశంలో చర్చించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి పిఠాపురానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు పైనా చర్చించినట్లు ఆయన చెప్పారు. దేశ రాజకీయాల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి రికార్డు సృష్టించినటే ఆవిర్భవ దినోత్సవాన్ని విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. జనసేన చీఫ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి జనసేన ఇన్చార్జి తోట వినూత, సత్యవేడు ఇన్చార్జి లావణ్య కుమార్, తిరుపతి నుంచి రాజా రెడ్డి, సర్వేపల్లి ఇన్చార్జి సురేష్ నాయుడు, గూడూరు ఇన్చార్జి మునిగిరిష్, వెంకటగిరి ఇన్చార్జి ప్రకాష్, సూళ్లూరుపేట ఇన్చార్జి మహబూబ్ బాషా, చంద్రగిరి ఇన్చార్జి దేవర మనోహర్, రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు తమ్మినేని వెంకటేశ్వర రావు, ఆకేపాటి సుభాషిణి, హేమకుమార్, చంద్రబాబు, మధుబాబు, హరిశంకర్, పుటుకూరి ఆనంద్, విజయ్ కుమార్, తోట కృష్ణయ్య, ఆకుల వనజ తదితరులు.

## లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కోవడం ఖాయం

### టిడిపి నాయకులు ఆరోపణ

**విశాలాంధ్ర-కార్వేటినగరం:** గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన లిక్కర్ స్కాం లో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఇరుక్కోవడం ఖాయమని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్ ఆరోపించారు. సోమవారం కార్వేటి నగరంలో విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖలో అవినీతి జరగడం వల్లే ఇతర దేశాలకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. తప్పు చేసిన వారు చట్టం చేతుల్లో తప్పించుకోలేరన్నారు. డిప్యూటీ సీఎం గా అయిదు సంవత్సరాలు ఉన్న సమయంలో ఏ ఒక్క రోజైనా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఏ దళితవాడకైనా తీసుకువచ్చావాని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నాయుడు ని వక్రీకరించి అవాస్తవాలు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఎనిమిది నెలలకే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని దళిత వాడికి తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం దళితులకు వరాలు అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని నమ్మి ప్రజలు 164 ఫీట్లు అందించడం జరిగిందని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కృష్ణాపురం ప్రాజెక్ట్ చైర్మన్ అన్నామలై, టిడిపి నాయకులు పవన్ కుమార్, హేమంత్ కుమార్ రెడ్డి, రవి రాజు, జయ చంద్ర అయ్యప్ప మందడి, చంద్రయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆసుపత్రి వారిచే ఆయుష్ మెడికల్ క్యాంపు

**విశాలాంధ్ర-తిరుపతి:** తిరుపతిలోని స్థానిక ఈఎస్ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో నగరంలోని సిఎంఆర్ టెక్స్ టైల్స్ షాపింగ్ మాల్ లో సోమవారం ఆయుష్, యోగ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈఎస్ఐ కార్పొరేషన్ సంస్థ 74వ ఆవిర్భావ మాసోత్సవాల్లో భాగంగా వస్త్ర దుకాణంలో పనిచేసే ఈఎస్ఐ లబ్ధిదారులకు, సిబ్బందికి ప్రతి రోజూ యోగ చేయడంపైన కలిగే ఉపయోగాన్ని డాక్టర్లు వివరించారు. ఈ మెడికల్ క్యాంపులో స్పెషలిస్ట్ డాక్టర్ పి.రమేష్ కుమార్, ఆయుష్ డాక్టర్స్ స్వప్న మంజరీ, శ్రీలత, హెడ్ నర్స్ పి.సరస్వతమ్మ, వైద్య సిబ్బంది.. సి.ఎస్. మంజుల, హేమలత, జయంతి, నరసింహులు, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ఆటో మెకానిక్‌ల షెడ్లకు స్థలాలు కేటాయించాలి

### ఏఐటీయూసీ. నాయకులు ఎన్.శివ డిమాండ్

**విశాలాంధ్ర-తిరుపతి:** స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నగరంలో ఆటో మెకానిక్స్ షెడ్లకు స్థలాలు ఇవ్వాలని గత 40 సంవత్సరాలుగా నగరంలో అక్కడక్కడ షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని ఆటోలకు మరమ్మతులు చేసుకునేవారు నగరం విస్తరించడంతో స్మార్ట్ సిటీ పేరుతో ఇటు మునిసిపల్ అధికారులు రోడ్లపై ఆయిలు వేస్ట్ పడవేస్తున్నారని నగరం సుబ్బరంగా ఉంచాలని మీరు ఎక్కడైనా బయట ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసుకోవాలని అంటున్నారు అటు పోలీసులు నగరంలో రోడ్లపై మరమ్మత్తులు చేయరాదని ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని ఫైన్లు వేస్తున్నారు. చదువుకొని ఉద్యోగాలు రాక మెకానికల్‌గా ట్రైనింగ్ తీసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరికి ప్రభుత్వం గాని లేక ఏపీ ఐఐసీ. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్ ఇన్ఫో స్ట్రక్చర్స్ కార్పొరేషన్. ద్వారా గాని. ఎక్కడైనా షెడ్లకు స్థలాలు కేటాయిస్తే అక్కడ షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు తక్షణమే కలెక్టర్ చొరవ తీసుకొని వీరి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో విన్నతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు. ఏఐటియుసి అధ్యక్షులు కేవై రాజా, జే.పాండు, వి.ముత్తు, సురేష్, ఎన్.ఎం.శేఖర్ రమేష్, వి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ వెస్ట్ క్లబ్ సేవలు అభినందనీయం

**విశాలాంధ్ర-గూడూరు:** గూడూరు పట్టణంలోని డిఎన్ ఆర్ కమ్యూనిటీ హాల్లో సోమవారం రోటరీ డిస్టిక్ గవర్నర్ సాధుగోపాలకృష్ణ అధికారిక పర్యటనలో భాగంగా ఆయనకు క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా సరస్వతీ శిశు మందిరం పాఠశాలకు ఫర్నిచర్ అందజేసి, హాకీ క్రీడాకారులకు ప్రతినెలా అందించే పౌష్టికాహారం అందజేశారు. ఫ్రీజర్ బాక్స్‌ను అందించడంతోపాటు, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ మాట్లాడుతూ పేద ప్రజలకు,విద్యార్థులకు రోటరీ వెస్ట్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. గూడూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో రోటరీ వెస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమంలో అలాగే కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని తెలియజేశారు. అనంతరం క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నాసిన నాగులు, చోళవరం గిరిబాబు, పి.డి.జి మునిగిరీష్, ఏ.జి వాసు గౌడ్, సీనియర్ రొటేరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, శ్రీకంటి రామ్మోహనరావు, బి.శ్రీకాంత్ రెడ్డి, బండి ధనుంజయ రెడ్డి, ఎం.వాసు, బొమ్మిడి శ్రీనివాసులు, శేగు శ్రీనివాసులు,సనత్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి, స్వర్ణ రాజశేఖర్ రెడ్డి, దశరథ రామిరెడ్డి, మల్లు విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ మంజూరు చేయండి: సిపిఐ పార్టీ డిమాండ్

**విశాలాంధ్రు-సూళ్లూరుపేట:** ఎన్డీఏ కూటమి ఏర్పడి దాదాపు పది నెలలు పూర్తి అవుతున్న ఎన్నికల్లో హామీల్లో భాగంగా కొత్త పెన్షన్ అమలు చేస్తామని తెలియజేశారు. కానీ వట్రపాలెం లో దాదాపు 100 మందికి పెన్షన్ను మంజూరు చేయవలసి ఉంది ఎప్పుడు సచివాలయం కి వెళ్ళి అర్జీలు ఇచ్చిన సర్వర్ పనిచేయట్లేదని, లాగిన్ ఓపెన్ అవ్వటం లేదని చెబుతున్నారు అని సీపీఐ పార్టీ నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ చిన్నయ్యకు వినతి పత్రాన్ని అందజేసి పై సమస్యలను పరిష్కరించే విధంగా తోడ్పడవలసిందిగా కమిషనర్ని కోరారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ. ఆనంద్, వేలు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మాలనై అవగాహన

**విశాలాంధ్ర-పుత్తూరు:** నారాయణవనం మండలంలోని పాలమంగళం జడ్పీ హైస్కూల్ నందు బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ పిచ్చాటూరు ప్రాజెక్టు తరపున నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పిజెడి శోభారాణి తమ ప్రసంగంలో బాల్య వివాహాల వలన జరుగు అనర్థాలు అదేవిధంగా కిషోర్ బాలికలకు శారీరకంగా వచ్చే మార్పులు సమస్యలు వాటిని అధిగమించే విధానము ఆత్మరక్షణ కోసం అవలంబించే పద్ధతులు బాలికల అక్రమ రవాణా బాల్య కార్మికుల నిర్మూలన కిషోర్ బాలికలు తీసుకోవలసిన పౌష్టికాహారం రక్తహీనత మరియు నివారణ పద్ధతులు మొదలుకు విషయాల మీద హైస్కూల్లోని బాల బాలికలకు వివరించడం జరిగినది. బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించడము సంతకాలు సేకరణ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం పాఠశాల ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ కార్యకర్తలైన జ్యోతి హరిప్రియ సరళ శకుంతల సంపూర్ణ మొదలగున్నవారు తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఎంపీడీవో కార్యాలయంలో ముమ్మరంగా పనులు

**విశాలాంధ్ర-కార్వేటి నగరం:** కార్వేటినగరం మండల పరిషత్ కార్యాలయంలో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. మండల పరిషత్ కార్యాలయం రూపురేఖలు సుందరంగా మారుతున్నాయి ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మహిళా ఎంపీటీసీలు, సర్పంచులు అభ్యర్థన మేరకు మహిళల కోసం నూతనముగా మరుగుదొడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయి అదేవిధంగా మండల సముదాయం ప్రారంభంలో గతంలో సంస్థానా దీషుల కాలంలో నిర్మించిన ఆర్చి ఓ గుర్తు తెలియని లారీ ఢీ కొనడం జరిగింది. దీంతో అక్కడ నూతనంగా పిల్లర్స్‌ను ఏర్పాటు చేసి నూతనంగా ఆర్చి నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయానికి పెయింట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇంకో వారంలో పూర్తవుతుందని ఎంపీడీవో చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ పనులపై మండల ఎంపిటిసిలు సర్పంచులు ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## సేంద్రియ పంటలు ఆరోగ్యకరం

**విశాలాంధ్ర-కార్వేటినగరం:** సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పంటలు ప్రజలకు ఆరోగ్యకరమైనవని మండల విద్యాశాఖ అదికారి విజయకుమార్ అన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సేంద్రియ ఎరువులతో సాగు చేసిన కూరగాయల స్టాల్ను ఏర్పాటు చేశారు. స్టాల్ను సందర్శిమచిన ఎంఈవొ మాట్లాడుతూ రసాయన ఎరువులతో సాగు చేసిన కాయకూరలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ప్రజలు అంతు పట్టని రోగాలతో బాధపడుతున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పంటలను ఆహారంగా తీసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్సుకరమన్నారు. ఉపాధ్యాయులు. అంగన్వాడీ వర్కర్లు తమ పాఠశాలల ఆవరణంలో సేంద్రియ ఎరువులతో కూడిన కూరగాయలు సాగు చేసి మధ్యాహ్నం భోజనంలో పోషకాలతో కూడిన భోజనాన్ని అందించాలని సూచించారు. ప్రతి పాఠశాల ఆవరణంలోను ఇలాంటి పంటలను సాగు చేయడానికి ఉపాధ్యాయులు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవొ 2 మనోజ్కుమార్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రేఖ పలువురు ప్రకృతి వ్యవసా సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ పరిపాలన అధికారినిగా జ్యోతి

**విశాలాంధ్ర-సత్యవేడు:** సత్యవేడు మండల పరిషత్ పరిపాలన అధికారినిగా జ్యోతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దతిప్పసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న జ్యోతి డిప్యూటేషన్ ఉత్తరులపై ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారినిగా జ్యోతి బాధ్యతలు చేపట్టడం జరిగింది.

## రంగయ్యగుంట గ్రామంలో నవోదయం 2.0

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** గ్రామమునందు అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని, నాటుసారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించేందుకు రంగయ్యగుంట గ్రామంలో నవోదయం 2.0 కార్యక్రమం ప్రొహిబిషన్ అధికారులు సోమవారం నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ చిత్తూరు వారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, వారి సిబ్బంది కెవిబి పురం మండలం రంగయ్యగుంట గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామము నందు అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని, నాటుసారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుటకు ఈ కార్యక్రమాలను రూపొందించారు. గ్రామమునందు గ్రామాధికారులు, ఎక్సైజ్ అధికారులు గ్రామస్తులకు అటువంటి అక్రమ నాటుసారాయి గురించి వాటి దుష్ప్రభావాలగురించి తెలియజేసి తయారీదారులను, సేవించువారిని పూర్తిగా మాన్పించుటకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ ఐ.లావణ్య, శ్రీకాళహస్తి సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీకాళహస్తి కె.భాస్కర్, నిరంజన్ రెడ్డి, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్కూల్ హెడ్ మాస్టర్, సర్పంచ్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

### పరీక్షలకు 28,783 మంది హాజరు, 572 గైర్హాజరు

**విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్:** తిరుపతి జిల్లాలో సోమవారం జరిగిన ఇంటర్మీడియెట్ 2వ సంవత్సర పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని సోమవారం జరిగిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 28,783 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ జీవి. ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 14 వొకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 2వ లాంగ్వేజ్ పేపర్ - పరీక్ష జరిగిందని, ఈ పరీక్షకు జనరల్ 28,322 మంది, ఒకేషనల్లో 1,033 మంది మొత్తం 29,355 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 541 , ఒకేషనల్లో 31 మంది, మొత్తం 572 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్ఐఓ ఆ ప్రకటనలో తెలిపారు.

## శాస్త్రోక్తంగా ముగిసిన బాలాలయం

**విశాలాంధ్ర-తిరుపతి:** తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద గల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ లక్ష్మీ నారాయణస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ గోదా అమ్మవారి ఆలయంలో అష్టబంధనం కారణంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బాలాలయం కార్యక్రమాలు సోమవారం ఉదయం పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా ముగిశాయి ఇందులో భాగంగా ఉదయం 8 గంటలకు యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ నిర్వహించారు. ఉదయం 9.20 నుండి 9.55 గంటల మధ్య మేష లగ్నంలో బాలాలయ సంప్రోక్షణం నిర్వహించారు. తదుపరి మహా సంప్రోక్షణ నిర్వహించే వరకు భక్తులు బాలాలయంలో స్వామివారిని దర్శించుకోవచ్చు. గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం "బాలాలయం" చేపడతారు. ఇందుకోసం ఆలయంలోని ముఖ మండపంలో నమూనా ఆలయం ఏర్పాటుచేసి గర్భాలయంలోని మూలవర్ల చిత్రపటాలను ఏర్పాటు చేస్తారు. తదుపరి మహా సంప్రోక్షణ జరిగే వరకు స్వామి, అమ్మవార్లకు నిత్యకైంకర్యాలన్నీ ఇక్కడే నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, వైఖానస ఆగమ సలహాదారు సీతారామాచార్యులు, రుత్వికులు, అధికారులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు న్యాయం చేయాలి



**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రగతిశీల పారిశుధ్య కార్మిక సంఘం జాతీయ పర్యవేక్షులు శ్రీనివాస్ షెఫర్డ్, రాష్ట్ర కార్యదర్శి పులి శ్రీకాంత్ డిమాండు చేశారు. ఈ మేరకు వారు సోమవారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. గ్రామ, పట్టణ, నగర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర మరువ లేనిదన్నారు. కొవిడ్ వేళ పారిశుధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి పని చేశారన్నారు. ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచి పద్ధతికాదని హితవు పలికారు. పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న కార్మికులకు చెప్పులు, నూనె, సబ్బు, గ్లౌసులు, మాస్కులు ఇవ్వాలన్నారు. కనీస వేతన చట్ట ప్రకారం వీరికి జీతాలు చెల్లించాలని శ్రీనివాస్ షెఫర్డ్, పులి శ్రీకాంత్ డిమాండు చేశారు.

## నా భర్తను వాళ్ళ తమ్ముడే చంపేశాడు

**విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి:** బైరెడ్డిపల్లి మండలం దేవ దొడ్డికి చెందిన నరేంద్ర ఆదివారం మరణించాడు. అతన్ని తన తమ్ముడు సురేంద్రనే చంపించేసాడని నరేంద్ర భార్య బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదు చేశారు. చౌడేపల్లి చిన్న కొండపల్లి కి చెందిన కుసుమ అనే ఆమెను నరేంద్ర 20 సంవత్సరాలకు ముందు వివాహం చేసుకున్నాడు. ఆమెకు హేమ, హర్ష అని ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆదివారం తన భర్త చనిపోవడంతో ఆమె సోమవారం భర్త స్వగ్రామం అయిన దేవ దొడ్డికి బయలుదేరినది. ఆదివారం రాత్రే తన భర్తకు అంత్యక్రియలు చేసినట్లు తెలుసుకొని అనుమానంతో తన భర్తను ఆయన తమ్ముడు సురేంద్ర హత్య చేశాడని ఆమె బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వేతనాల కోసం 'మెగా' కార్మికుల నిరసన

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** వేతనాల కోసం 'మెగా' కార్మికులు సోమవారం నిరసనకు దిగారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి-నాయుడుపేట ఆరు లేన్ల జాతీయ రహదారి విస్తరణ పేరిట పనులు ప్రారంభించిన మెగా సంస్థ అడుగడుగునా కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోంది. కార్మికుల భద్రతను గాలికొదిలేసిన ఆ సంస్థ వేతనాల విషయంలోనూ ఎగవేత ధోరణిని అవలంబిస్తోంది. మెగా సంస్థకు మ్యాన్ పవర్ ను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ రెండు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదు. దీంతో కార్మికులు శ్రీకాళహస్తి సమీపంలో ఉన్న మెగా బేస్ క్యాంపు వద్ద గేట్లను మూసి నిరసన తెలియజేశారు. తమకు వేతనాలు చెల్లించేంతవరకు పనులు చేయబోమంటూ సహాయ నిరాకరణ చేశారు. కనీసం సంక్రాంతికి కూడా తమకు వేతనాలు చెల్లించకపోవడంతో పండుగను కుటుంబంతో కలిసి ఆనందంగా గడపలేకపోయామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికుల పట్ల మెగా సంస్థ నిర్లక్ష్యం వీడి వేతనాలు వెంటనే మంజూరయ్యేలా చొరవ చూపాలని డిమాండు చేశారు. లేకుంటే మెగా పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్మికుల ఆందోళనతో దిగొచ్చిన మెగా జీఎం మల్లిఖార్జున మంగళవారం సాయంత్రం లోపు జీతాలు చెల్లించే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు.

## వాహనదారులు నిబంధనలు తప్పక పాటించాలి

**విశాలాంధ్ర-పాలసముద్రం:** వాహన దారులు నిబంధనలు తప్పక పాటించాలని ఎస్సై చిన్న రెడ్డప్ప అన్నారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన సోమవారం నాడు పాలసముద్రం మండల పరిధిలో వాహనదారులకు ప్రభుత్వం జారీ చేసిన జరిమానాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఇన్సూరెన్స్ పొల్యూషన్ వాహనానికి సంబంధించిన ప్రతి డాక్యుమెంట్లు తప్పనిసరిగా వారి దగ్గర ఉంచుకోవాలన్నారు అదేవిధంగా ఆటో వ్యాన్లో నడిపేవారు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలన్నారు వాహనదారులు కూడా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణ నష్టం తగ్గించవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తంతారు పాల్గొన్నారు

# చైన్ స్నాచర్ అరెస్ట్

## రూ.రెండు లక్షల 36,800 విలువ చేస్తే బంగారం చైన్ స్వాధీనం

**విశాలాంధ్ర-పుత్తూరు :** పుత్తూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ చైన్ స్నాచర్ ను పుత్తూరు పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుండి సుమారు రెండు లక్షల 36,800 విలువచేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. డి ఎస్ పి రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి ఎస్ పి ఆదేశాల మేరకు పుత్తూరు పట్టణానికి చెందిన వెంకటరమణ రాజు సతీమణి భారతి మెడలోని సుమారు 32 గ్రాముల బంగారు చైన్ ను పుంగునూరులోని పాలెం పల్లె కు చెందిన కొత్తపల్లిచెంగల్ రాయలు కుమారుడు కొత్తపల్లి బాలకృష్ణ (40) అనే వ్యక్తి పట్టణంలో బాడుగకు ఇల్లు కావాలని భారతి అనే మహిళ వద్ద అడిగగా ఆమె మిద్దె పై ఉన్న ఖాళీ ఇల్లు చూపించాలని కోరాడు. దీంతో వెంకటరమణ రాజు భార్య భారతి అతనికి ఇల్లు చూపే క్రమంలో ఆమె మేడలోని సుమారు 32 గ్రాముల బంగారు చైన్ ను లాక్కొని వెళ్ళిపోయాడని డిఎస్పి రవి కుమార్ తెలిపారు. దీంతో భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తమ సిబ్బంది సి ఐ సురేంద్ర నాయుడు, ఎస్సై ఓబయ్యలు కలిసి కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేశారన్నారు. సోమవారం వేపగుంట సమయంలో సమీపంలో ముద్దాయి బాలకృష్ణని అరెస్ట్ చేసి గ్రామస్తుల సమక్షంలో విచారించగా బాలకృష్ణ అనే వ్యక్తి నేరం అంగీకరించారని సి ఐ సురేంద్ర నాయుడు. తెలిపారు. పుత్తూరు అర్బన్ ఎస్ఐ ఓభయ్య చాకచక్యంగా అత్యల్పకాలంలో కేసును చేదించారని తెలిపారు. అంతేకాకుండా ముద్దాయి బాలకృష్ణ నుంచి 32 గ్రాముల బంగారు చైన్ ను స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు అతి తక్కువ కాలంలో కేసును చేదించిన సిఐ సురేంద్ర నాయుడు, ఎస్ ఐ ఓబయ్య పోలీస్ సిబ్బంది దాము, వేలు, రఘు,ఉదయగిరి అభినందిం చి సి ఐ సురేంద్ర నాయుడు,ఎస్ ఐ ఓబయ్య రివార్డ్ ఇవ్వాలని ఎస్ పికి ప్రతిపాదించినట్లు డిఎస్పి రవికుమార్ తెలిపారు.

# నరువి హాస్పిటల్‌లో రోగికి అత్యంత అరుదైన చికిత్స

## మెడికల్ టీమ్ ను అభినందించిన డాక్టర్ జీవి సంపత్

**విశాలాంధ్ర- తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ లోని కుప్పంకు చెందిన 55ఏళ్ల వ్యక్తికి వేలూరు నరువి ఆసుపత్రిలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం భారత దేశంలోనే మొదటి సారి. ఈ సర్జరీలో పాల్గొన్న మెడికల్ టీమ్ ను నరువి ఆసుపత్రి ఛైర్మెన్ డాక్టర్ జీవి సంపత్ అభినందనలు వ్యక్తం చేశారు. చికిత్స పూర్తి చేసుకున్న రోగి పూర్తిగా కోలుకోగా, తన దిన చర్యను రొటీన్ గా కొనసాగిస్తున్నారు. ఈ సర్జరీదాదాపు 8గంటల పాటు చేపట్టారు. అత్యంత ప్రతిభావంతులైన డాక్టర్ల బృందం అత్యంత నాణ్యంగాను, ప్రత్యేక నాయకత్వంలో నిర్వహించారు. దీనిపై నరువి హాస్పిటల్స్ ఛైర్మెన్ డాక్టర్ జీవి సంపత్ విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కుప్పంకు చెందిన రోగి కొద్ది నెలల క్రితం వేలూరులోని నరువి ఆసుపత్రి చేరినట్లు తెలిపారు తల వాచి పోవడంతో పాటు స్పృహ కోల్పోయి ఉన్నట్లు తెలిపారు. అతనిని పరీక్షించిన న్యూరో సర్జన్లు, కార్డియో సర్జన్లు, అనస్తీషియాల బృందం అతని పరిస్థితిపై చర్చించారని అన్నారు. తలలో మెదడు వద్ద నరాలు చిట్లి పోయి ఉండటంతో శస్త్ర చికిత్స చేయాలనే నిర్ణయానికి వచ్చారు. దీనికి గాను న్యూరో సర్జన్ డాక్టర్ పాల్ హెన్రీ నాయకత్వంలో డాక్టర్ భూపేష్ పుగళేంది, డాక్టర్ శివకుమార్, కార్డియో సర్జన్ డాక్టర్ వినాయక్ శుక్ల, డాక్టర్రే జార్జి, అనస్తీషియన్ డాక్టర్ శరవణన్, డాక్టర్ రాజశేఖర్ లతో టీమ్ ఏర్పడింది. ఈ సర్జరీ సమయంలో మెదడుకు వెళ్లే రక్తాన్ని శరీరంలోని హార్ట్-లంగ్ మెషీన్లకు మళ్లించారు. బ్లడ్ క్లాట్ కాకుండా దానికి తగిన ప్రత్యేకమైన మందులను అందజేసినట్లు తెలిపారు. దీంతో శరీరం 18డిగ్రీల ఉష్ణోగ్రతకు తగ్గింది. సాధారణంగా మనిషికి 36డిగ్రీల ఉష్ణోగ్రత అవసరం ఉంటుందని అన్నారు. శరీరం ఉష్ణోగ్రత తగ్గడం వల్ల మెదడకు రక్షణ కల్పించినట్లు చెప్పారు. మెదడుకు సర్జరీ పూర్తయిన తరువాత శరీరం సాధారణ ఉష్ణోగ్రతకు చేరుకుందని అన్నారు. గుండె పని చేయడం తిరిగి ప్రారంభించిందని చెప్పారు. రక్తం తిరిగి శరీరంలోని అన్ని విభాగాలకు ప్రసరణ కొనసాగించ బడిందన్నారు. కొద్ది రోజుల తరువాత మురళి పూర్తిగా కోలుకున్నాడని సాధారణ జీవనంలోకి వచ్చిన తరువాత డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. ఇలాంటి సర్జరీ భారత దేశంలోనే తొలిసారిగా నిర్వహించినట్లు డాక్టర్ సంపత్ తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పద్దు

**విశాలాంధ్ర - పుత్తూరు :** పుత్తూరు మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు,పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలిని ప్రైవేట్ కంపెనీ/ఏజన్సీలకు అప్పజెప్పొద్దని కోరుతూ ఈరోజు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసిజిల్లా ఉపాధ్యక్షులు వైయస్ మనీ పుత్తూరు గౌరవ అధ్యక్షులు డి మహేష్ డిమాండ్ చేశారు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం జరపాలని రాష్ట్రపతి పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా కలెక్టర్ కార్యాలయం దగ్గర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడతూ గత ప్రభుత్వం ఆప్కాస్ను రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులందరినీ ఆప్కాస్ లో చేర్చడం జరిగింది. కానీ ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం ఆప్కాసన రద్దు చేస్తామని ప్రకటించడం జరిగింది. ఆప్కాసుని రద్దు చేసి కూటమి ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలకు మున్సిపల్ కార్మికులను బదలాయించడాని మానుకోవాలని కోరుతూ కోరుతూ ఆప్కాస్ ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అర్హులైన సీనియారిటీ కలిగి ఉన్న అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ మరియు మూడు డీఏలు సత్వరం విడుదల చేయాలని కోరారు మున్సిపాలిటీలో పని చేస్తూ కార్మికులు మరణించడం జరిగింది ఆ కార్మిక కుటుంబాలకు రావలసిన పిఎఫ్ డబ్బులు గానీ పెన్షన్లు గాని ఇంతవరకు వాళ్ళ కుటుంబాలకు చేరలేదు. ప్రతి నెల ఈఎస్ఐ డబ్బులు వసూలు చేసినప్పటికీ కొన్ని మున్సిపాలిటీల్లో ఈఎస్ఐ కార్డు ఇవ్వలేదు. కార్మికులకు ఉచిత వైద్యము చేసుకునే విధంగా వెంటనే ఈఎస్ఐ కార్డులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కార్మికుల సాంఘిక సంక్షేమ దృష్ట్యా వెంటనే పిఎఫ్ ఈఎస్ఐ పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించి కార్మికుల బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన శానిటేషన్ కార్మికుల సంఖ్యను పెంచాలని , మున్సిపల్ కార్మికులకు పని భారం తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల.సమస్యలను. పరిష్కరించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పైన ఉన్నది. పై సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, బాలకృష్ణ,నాగభూషణం, కుమార్ ,వెంకట ముని, రామయ్య పాల్గొన్నారు.

## సాయి నగర్ రెసిడెన్షియల్ ఏరియాలో

# బ్రాందీ షాపులు పెట్టొద్దు

**(మొదటి పేజీ తరువాయి)** అప్పులు తీసుకుంటున్నటువంటి ఇండియన్ బ్యాంకు మరోపక్క 60 పడకల హాస్పిటల్ సుమారు మూడు స్కూల్లు ఇక్కడ నడుపుతున్నాయని ఇలాంటి ప్రాంతంలో బ్రాందీ షాప్ పెట్టడానికి ఎక్సైజ్ అధికారులు ఎలా అనుమతిని మంజూరు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు మహిళలు రోజు వెయ్యి మంది అప్పులు కోసం ఇదే దారిలో వచ్చి బ్యాంకులో డివైడర్ పైన కూర్చుంటారని ఇక్కడ మద్యం తాగి రోడ్డు మీదనే విచ్చలవిడి గా అసాంఘిక చర్యలు పెరిగిపోయి శాంతి భద్రతలకు విగాథం కలిగే ప్రమాదం ఉన్నందున ఇక్కడ బ్రాందీ షాపు అనుమతిని రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ జిల్లా విశ్వనాథ్ జనమాల గురవయ్య రమణయ్య ఆనంద్ ఎన్డీ రవి వైయస్ మనీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

**విశాలాంధ్ర- పీలేరు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిషన్ సఖీ కార్యక్రమం లో భాగంగా బాల్యవివాహల నిర్మూలన పై అవగాహనా ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీడీపీఓ సి. రాజమ్మ, వెలుగు ఏపీఎం జవహర్ బాషా, ఐసీడిఎస్ సూపర్వైజర్ స్వర్ణ. ఉమ, లావణ్య సోషల్ వర్కర్ , వెలుగు సీసీ లు, చంద్రకళ, మంజుల, కవిత, అహ్మద్ బాషా, మాసయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

# సమాజానికి పెనుముప్పుగా మారిన సెల్ ఫోన్

**విశాలాంధ్ర-పీలేరు:** సమాజానికి సెల్ ఫోన్ పెనుముప్పుగా మారిందని విశ్రాంతి ఉపాధ్యాయుడు రవీంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పీలేరు మండలం జడ్పీ హైస్కూల్లో 1985బి86 సంవత్సరం 10వ తరగతి పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయుల సమ్మేళన కార్యక్రమం స్థానిక జడ్పీ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు పార్వతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పూర్వపు విద్యార్థులు పూర్వపు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సమావేశంలో విశ్రాంతి గణిత ఉపాధ్యాయుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మేము కూడా కొన్ని పొరపాట్లు చేశామని అంగీకరించారు. అయితే దాని వలన ప్రస్తుతం వారు జీవితాల్లో స్థిరపడడం జరిగిందని గుర్తు చేశారు. పాఠశాల నిలబడ్డానికి కీర్తిశేషులు రామచంద్ర రెడ్డి 10000 ఆర్థిక సహాయం అందించారని అన్నారు. గతంలో మేమందరం ఇక్కడ పనిచేసే వారం స్థానికులు కావడంతో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఎనలేని కృషి చేశామని అన్నారు. మీ తల్లిదండ్రులు మీ కృషి వల్ల ఒక స్థాయిలో స్థిరపడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుడు రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు కనీసం పాస్ మార్కుల కోసం కఠినంగా వ్యవహరించడం జరిగిందన్నారు. అప్పటి పిల్లలు సురేందర్ రెడ్డికి ధర్మరాజు అని తెలుగు పద్యాలు చంద్రశేఖర్ రెడ్డికి చంద్రుడని నాకు చండశాసను బిరుదు ఇవ్వడం జరిగింది అన్నారు. విద్యార్థులు ఎదగడానికి క్రమశిక్షణ కృషి ఎంత అవసరమన్నారు. నేను సమాజాన్ని సెల్ఫోన్ ఎంతో ప్రభావితం చేస్తుందని అన్నారు. దాని ఫలితంగా సమాజం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ సామాజిక రంగంలో వెనుకబాటు గురవుతుందని అన్న గుర్తు చేశారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పిల్లలు ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్రం విశ్రాంతి ఉపాధ్యాయుడు వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఆ రోజుల్లో పిల్లలను ఎవరిని దండించిన అది కేవలం విద్య కోసమే అన్నారు. చాలామంది ఆనాటి విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్థిరపడడం జరిగిందన్నారు. మిగిలిన వారు వివిధ రంగాల్లో ఓ స్థాయిలో ఎదగడం మాకు ఎంతో ఆనందకర మన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి విశ్రాంత ఉపాధ్యాయుడు నాగరాజా మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు వీరితోపాటు అప్పుడు పాఠశాల కాటంరాగా పనిచేసిన రామకృష్ణ కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పాఠశాలకు తాగునీటి కోసం తాగునీటి శు ద్ధియంత్రము బీరువాను విశ్రాంతి విద్యార్థులు బహుకరించారు.

## ఆకట్టుకున్న చిన్నారి ప్రవాసిని భగవద్గీత పఠనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముక్కంటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధూర్జటి కళా ప్రాంగణంలో శ్రీకాళహస్తి పట్టానికి చెందిన చెందిన చిన్నారి ఎం.ప్రవాసిని భగవద్గీత 12వ అధ్యాయం పఠించింది. అలాగే దాని అర్థము ఆంగ్లములో వివరముగా తెలిపింది. భక్తులు ఆనందంగా తిలకించి ఆ చిన్నారిని ఆశీర్వదించారు. గతంలో ఈ చిన్నారి రాష్ట్రస్థాయిలో ఎన్ని అనేక అవార్డులు పొందింది. అనంతరం దేవస్థానం తరపున చిన్నారికి తీర్థప్రసాదాలు, సర్టిఫికెట్ అందించి, ఆశీర్వదించారు.

## సబ్సిడీ రుణాల కొరకై ఇంటర్వ్యూలు: ఎంపీడీఓ

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం లో బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరపనున్నట్లు ఎంపీడీవో అరుణ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు తమతోపాటు బ్యాంకర్లు పాల్గొంటారని రుణాల కొరకై దరఖాస్తు చేసుకున్న బీసీ,కాపు,ఈబిసి,రెడ్డి,కమ్మ కులాలకు సంబంధించిన దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని పేర్కొన్నారు.

## ముక్కంటి ఆలయ ఉద్యోగి నిజాయితీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరం స్వామి ఆలయం పారిశుద్ధ్య విభాగంలో పని చేసే మాధవయ్య అనే ఉద్యోగి తన నిజాయితీ చాటుకున్నాడు. తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగ గ్రామానికి చెందిన కె..ప్రేమ్ కుమార్ అనే భక్తుడు సోమవారం శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం వచ్చాడు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ సుమారు రూ.2లక్షలు విలువ చేసు మూడు సవర్ల బంగారు బ్రాస్ లైట్ పోగొట్టుకున్నాడు. ఈ బంగారు గొలుసు పారిశుద్ధ్య కార్మికుడైన మాధవయ్యకు దొరికింది. దీంతో ఆయన ఈ బంగారు ఆభరణాన్ని ఆలయం వద్ద పని చేసే పోలీసు లకు అప్పగించి తన నిజాయితీ చాటుకున్నాడు. పోలీసులు విచారించి ఈ బ్రాస్ లైట్ ను ప్రేమ్ కుమార్‌కు అప్పగించారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలోని దామలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సోమవారం టిడిపి నాయకులు కిట్లను పంపిణీ చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందరికీ పరీక్షలకు ఉపయోగపడే ప్యాడు ,పెన్ను రబ్బరు, పెన్సిల్ మొదలగు వాటితో కూడిన కిట్లను ఉచితంగా అందజేశారు. అందులో భాగముగా పాకాల మండలం దామల చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఆయన పంపిన కిట్లను ఎన్డీఏ కూటమి నాయకులు విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘునాథ నాయుడు నాయకులు చిన్నబ్బ నాయుడు, చలపతి ,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూమి ఆక్రమణ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని కాగిత పంచాయతీకి చేరిన పొలగాలపల్లి గ్రామంలో దళితుల భూమి ఆక్రమణ చోటు చేసుకున్నది వివరాలు వివరాలు లోకి వెళితే అదే గ్రామానికి చెందిన బోయ కొండమ్మకు 2006లో సర్వేనెంబర్ 355 3 లెటర్ నందు 2 81 ప్రభుత్వ భూమిని పట్టాయి అదే గ్రామానికి చెందిన వెంకట వాల్మీకి బోయకొండ అమ్మ కుమారుడు రామయ్యకు 2002లో నగదు అప్పిచ్చినానని భూమి తాకట్టు పెట్టారని అగ్రిమెంట్ చేసుకుని ఆన్లైన్ ద్వారా డూప్లికేట్ పట్టాను తీసుకొని భూమిని ఆక్రమించుకున్నారు అలాగే అదే గ్రామానికి చెందిన రెడ్డమ్మ కదిరెమ్మ వీరనాగమ్మ వారికి చెందిన భూములు కూడా తొమ్మిది ఎకరాలను స్వాధీనం చేసుకొని భూమిని ఆక్రమించుకొని దళితులపై దాడులకు ఎత్తిస్తున్నాడు. సోమవారం చౌడేపల్లి తాసిల్దార్ హనుమంతు కు బాధితులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గం మాదిగ దండోరా అధ్యక్షుడు నరసింహులు హరిబాబు రెడ్డప్ప గోవిందు అంజి తదితరులు పాల్గొన్నారు.

# 29 రోజులుగా కొనసాగుతున్న పశువైద్య విద్యార్థుల నిరవధిక సమ్మె

## పశు వైద్య విద్యార్థులకు స్టైఫండ్ 7000 నుంచి 25000 వేలుకు పెంచాలి

విశాలాంధ్ర-తిరుపతి: పశు వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని పశువైద్య విద్యార్థుల న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని 29వ నిరవధిక సమ్మె రోజు రైతు సంఘం, ఐక్య విద్యార్థి సంఘాలు పశు వైద్య విద్యార్థులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేయడం జరిగింది.సందర్భంగా ఏపీ రైతు సంఘం నాయకులు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, ఎన్ఎస్‌యుఐ, ఎన్ఎల్ఎస్ఏ, బీసీ విద్యార్థి విభాగం, ఏఐఎస్ఏ, నాయకులు మాట్లాడుతూ 29 రోజులుగా విద్యార్థులు సమ్మె చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వం ఏ మాత్రం కూడా విద్యార్థుల గురించి ఆలోచించే ప్రయత్నం చేయడం లేదని అన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతి విద్యార్థులకు ఇతర వైద్య కోర్సుల విద్యార్థులతో సమానంగా (బివిఎస్‌సి, ఏహెచ్, ఎంవిఎస్‌సి, పిహెచ్‌డి) విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న నిరవధిక సమ్మెకు వెటర్నరీ విద్యార్థులకు సమానమైన పనికి సమానమైనటువంటి గౌరవ వేతనం ఇచ్చేంతవరకు కూడా ఏ పోరాటానికైనా సిద్ధమవుతామని ఏపీ రైతు సంఘం,విద్యార్థి సంఘాలు నాయకులు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు, గరివిడి, తిరుపతి డైరీ టెక్నాలజీ విద్యార్థులు ఈనెల మూడవ తేదీ నుండి తమకు ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ పెంచాలని దాదాపు 27 రోజులు క్లాసులు బహిష్కరించి శాంతియుత ఆందోళన చేస్తున్నారని వారు మాట్లాడారు. 2013 నుండి వెటర్నరీ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ కేవలం 7 వేలు,పీజీ విద్యార్థులకు నెలకు 9 వేలు, పిహెచ్‌డి విద్యార్థులకు 10 వేలు ఇస్తున్నారు. మెడికల్ విద్యార్థులకు నెలకు 25 వేలకు పైగా చెల్లిస్తున్నారు, పశు వైద్య విద్యార్థులకు వైద్యరంగంలోని విద్యార్థులకు స్టైఫండ్లో అత్యధిక వ్యత్యాసం చూపడం సరికాదని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. పసి వైద్య విద్యార్థులు ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాం చేయవలసి ఉంటుందని స్టాటిక్ ఫేస్, రొటేషన్ పేజ్ లలో రాష్ట్రంలో వెటర్నరీ పాలీక్లినిక్ లకు వివిధ డైరీ ఫామ్ లకు, యానిమల్ డయాగ్నస్టిక్ ల్యాబ్ లకు, పశుశి శిక్షణ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందని ఆ సమయంలో వారు తామే సొంతంగా ఆహారం వసతి ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది . మరియు ప్రయాణ ఖర్చులు భరించాల్సి ఉంటుంది ఇదంతా అధిక వ్యాయా ప్రయాసలతో కూడుకున్నది కానీ ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ 7 వేల రూపాయలు సరిపోవని విద్యార్థులు ఆందోళన చెందుతున్న వారి భవిష్యత్తును ఈ ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ స్టైఫండ్ లేదు. 14 వేల నుండి 24 వేలు వివిధ రాష్ట్రాల్లో ఇస్తున్నారు. 2013లో విద్యార్థులు చెల్లించే ఫీజు రూ.10,900 ఉంటే , 2025లో రూ. 47, 500 పెరిగింది. కానీ ప్రభుత్వం బి .వి .ఎస్ సి, విద్యార్థులకు స్టైఫండ్ ఇప్పటికీ 7000 మాత్రమే ఉంది .ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఖర్చులు ప్రకారం 10 శాతం అంటే నెలకు 700 పెరగాలి, అదేవిధంగా పెరుగుతున్న ఇన్ ఫ్లేషన్ 7 శాతం ప్రకారంగా చూసిన కనీసంగా నెలకు రూ.500 లుగా పెరగాలి. కానీ గత 13 సంవత్సరాలు స్టైఫండ్ పెంచకుండా ఉండటం ఏమాత్రం న్యాయబద్ధం కాదు అని హెచ్చరించారు. వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు సైతం విద్యార్థుల స్టేట్ అండ్ పెంచాలని కూటమి ప్రభుత్వానికి సిఫారసు చేశారు. కావున వెంటనే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పశు వైద్య విద్యార్థులకు న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో ఏపీ రైతు సంఘం, ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. పసి వైద్య విద్యార్థుల న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించకపోతే ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గోవిందస్వామి , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, రవి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జై కృష్ణ, రామకృష్ణ, ఎన్ఎల్ఎస్ఏ వ్యవస్థాపకులు సుందర్ రాజ్, బీసీ విద్యార్థి విభాగం నాయకుల తిరుమలేష్, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి చిన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు ఓం రాజ్, మోహన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీఏ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ పై శిక్షణ

విశాలాంధ్ర-తిరుపతి: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా బజాజ్ ఫిన్ సర్వీస్ సంస్థ స్థానిక కరకంబాడి రోడ్డులోని ఎస్వీసీఈ కళాశాల ఎంబీఏ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించింది.సోమవారం కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముంబై వాలచంద్ పీపుల్స్ ప్రాజెక్ట్ హెడ్ రష్మీ మన్నాని ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, పారిశ్రామిక రంగంలో ఉద్యోగాల సాధనకు అవసరమైన నైపుణ్యం, ఉద్యోగాన్వేషణలో బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థుల సందేహాలపై సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీసీఈ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, హెడ్ ప్రొఫెసర్ నీరజ, బజాజ్ ఫైన్ సర్వీస్ ప్రోగ్రాం ఇంచార్జి రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం 4 716 రోడ్డు లో పుత్తూరు నుండి నారాయణవనం నాగలాపురం మీదుగా చెన్నైకి వెళ్లే హైవే లో నారాయణవనం మండలం పరిధి హైవేలో జరుగుతున్న ప్రమాదాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం ఎంఆర్ పి ఎస్ తిరుపతి జిల్లా కార్యదర్శి మునివేలు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగింది నారాయణవనం పరిధిలో జరుగుతున్న ప్రమాదాలకు స్కూల్స్ , కాలేజీలు వద్ద కూడలి వద్ద స్పీడ్ బ్రేకర్లు లేదా బార్ గేట్లు ఏర్పాటు చేయాలని డిప్యూటీ కలెక్టర్ అర్జీ ఇవ్వడం జరిగింది స్పందిస్తూ నేషనల్ హైవే అథారిటీ వారి దృష్టికి తెలియచేసి ప్రమాదల జరగకుండా నివారణ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర- రామచంద్ర పురం: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండ లంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాసే 350 మంది విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) తన సొంత నిధులతో కొనుగోలు చేసిన ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, స్కేల్ పరీక్షా సామాగ్రిని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు ఎం.తిరువ ెలరెడ్డి, మాజీ ఎంపీపీ డి.బిందు మాధవి, చేకూరి జనార్దన్ చౌదరి, స్థానిక టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే పులివర్తి నాని అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేకూరి వెంకట ప్రసాద్, కోరా హరిప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు, పంతుల వెంకటేష్ నాయుడు, ఆకా దేవరాజులు, బండి విజయ్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజావరోహణం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 11వ రోజైన సోమవారం సాయంత్రం ధ్వజావరోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారి గర్భాలయానికి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభంపై వృషభ సంకేత ధవళ పతాకాన్ని ఎగురవేసి ధ్వజావరోహణ చేశారు. అంతకు మునుపు ధ్వజస్తంభం వద్ద స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ధ్వజావరోహణంతో శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు దాదాపు ముగిసి పోయాయి. సింహాసనం, కామధేనువుపై శివపార్వతుల పుర విహారం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్స వాలలో భాగంగా 11వ రోజైన సోమవారం రాత్రి నూతన వధూవరులైన శివ పార్వతులు సింహాసనం, కామధేనువుపై పురవిహారం చేశారు. శ్రీకాళహస్తీశ్వరుడు సింహాసనం పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు కామధేనువు పైనా ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పురవీదుల్లో ఊరేగుతున్న పార్వతీ పరమేశ్వరులకు భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగోన్నతిలో స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ దే తుది నిర్ణయం

### కమిషనర్ ఎన్.మౌర్య

**విశాలాంధ్ర-తిరుపతి:** నగరపాలక సంస్థ కార్యాలయములో హెల్త్ అసిస్టెంట్ పదోన్నతి కల్పించడంలో స్టాండింగ్ కమిటీ / కౌన్సిల్ వారు మాత్రమే తుది నిర్ణయం తీసుకోవలసి వుంటుంధని, ఇందులో కమీషనరుకు తుది నిర్ణాయాధికారాలు ఉండవు. కౌన్సిల్ లేని పక్షంలో ఉద్యోగొన్నతి లో తుది నిర్ణయం తీసుకునే అధికారం ప్రత్యేక అధికారికి ఉంటుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు జీ.ఓ.ఎం.ఎస్. నెం.780 తేదీ: 20.11.2008 అనుసరించి హెల్త్ అసిస్టెంట్ పోస్ట్ నకు కావల్సిన విద్యా అర్హత ఇంటర్మీడియట్ నందు బయాలజీకల్ సైన్స్ లేక మ్యాథ్స్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ కలిగి ఉన్నచో శానిటరీ జవాన్ నుండి హెల్త్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పించు వీలున్నది. కానీ తిరుపతి నగరపాలక సంస్థ నందు సదరు శానిటరీ జవాన్ పోస్టు లేనందున నిర్ధారించిన నాలుగవ తరగతి సీనియారిటీ జాబితాను అనుసరించి సదరు పై తెలిపిన అర్హతలు కలిగి ఉన్న వారిని హెల్త్ అసిస్టెంట్ పోస్టునకు పదోన్నతి కల్పించుటకు స్టాండింగ్ కమిటీ వారికీ అధికారము కలిగి ఉన్నది. ప్రస్తుతం స్టాండింగ్ కమిటీ లేనందున, తేదీ 20.02.2025 నందు జరిగిన కౌన్సిల్ సమావేశము నందు హెల్త్ అసిస్టెంట్ పదోన్నతి పై కౌన్సిల్ చర్చనీయాంసము ఉంచగా సదరు కౌన్సిల్ చర్చనీయాంసము పై కౌన్సిల్ సభ్యుల అభ్యర్ధన మేరకు కౌన్సిల్ తీర్మానము వాయిదా వేయడం జరిగినది. ఈ పదోన్నతిపై స్టాండింగ్ కమిటీ లేదా కౌన్సిల్ వారు మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. మరో గమనించదగ్గ విషయం ఏమిటంటే గతంలో ఎప్పుడూ కూడా ఈ పదోన్నతి సబ్జెక్టు ను కౌన్సిల్ లో ఉంచలేదు. స్టాండింగ్ కమిటీ లేకపోవడంతో, ఇందులో తుది నిర్ణయం తీసుకునే అవకాశం తనకు లేక పోవడంతో అర్హులకు న్యాయం జరగాలనే కమిషనర్ ఎన్.మౌర్య కౌన్సిల్ సబ్జెక్టుల్లో ఉంచారు. ఐతే ఈ అంశాన్ని కౌన్సిల్ వాయిదా వేయడం జరిగింది. కావున తదుపరి సూచనలు కొరకు ప్రభుత్వం వారికి పంపడం జరుగుతుంది. మరియు సదరు చర్చనీయాంశమును స్టాండింగ్ కమిటీ / కౌన్సిల్ వారి ముందు ఉంచడం జరుగుతుంది. ఈ విషయములో తప్పుడు ఆరోపణలు చేయడం భాధ్యతారాహిత్యం.

# సేంద్రియ ఎరువుల తయారీపై కలెక్టర్ ప్రశంసలు

### ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో స్టాల్ ఏర్పాటు చేయండి: కలెక్టర్

**విశాలాంధ్ర-వి. కోట:** మండల కేంద్రమైన వి. కోట మేజర్ పంచాయతీ లో చెత్త నుండి తయారు చేసిన సేంద్రీయ ఎరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్థానిక ఈవో శివ శంకర్‌ను ప్రశంసించారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి ఎంతో మంది వస్తారని ఈ సందర్భంగా అక్కడికి వచ్చే రైతులకు సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన కల్పించాలని తద్వారా రైతులకు సేంద్రియ ఎరువులను అందించాలనే ఉద్దేశంతో వి. కోట మేజర్ పంచాయతీలో తయారు చేసిన సేంద్రియ ఎరువుల స్టాల్ ను ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో సర్పంచ్ లక్ష్మమ్మ, ఈవో శివశంకర్‌లు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో స్టాల్ ఏర్పాటు చేశారు. స్టాల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సేంద్రియ ఎరువుల తయారీ విధానం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఈవో శివశంకర్ మాట్లాడుతూ వి.కోట మేజర్ పంచాయతీలో సేకరించిన చెత్తతో తయారు చేసిన ఎరువులు కిలో ధర పది రూపాయలకే రైతులకు అందించనున్నట్లు తెలిపారు. రైతులకు ఒక కిలో, రెండు కిలోలు, ఐదు కిలోలు, పది కిలోల చొప్పున అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎరువును ప్లాస్టిక్ రహిత (బట్ట బ్యాగులో) ప్యాకింగ్ చేసి పర్యావరణాన్ని సైతం కాపాడే విధంగా ఉండటంతో అభినందించిన కలెక్టర్ ప్రతి సోమవారం కలెక్టరేట్ లో సేంద్రియ ఎరువుల స్టాల్‌ను ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారన్నారు. కలెక్టర్‌తో పాటు జెడ్పీ సిఇఓ రవికుమార్, డిపిఓ సుధాకర్ రావు, షన్ముగం లు ఉండగ వి.కోట పంచాయతీ కార్యాలయ సిబ్బంది బిల్ కలెక్టర్ సాదిక్ అలీ, పృథ్వి, బాల కృష్ణ చంద్రబాబు, నాగరాజు, 5వ వార్డు సభ్యులు కుమార్ రాజాలు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయం

### శ్రీ రాజరాజేశ్వరి జ్ఞాన పీఠం పీఠాధిపతి మూర్తి స్వామి

**విశాలాంధ్ర-తిరుపతి:** రేణిగుంట విమానాశ్రయం మార్గం వద్ద గల క్రీడా మైదానంలో రమేష్ లెవెన్స్ ఆధ్వర్యంలో వై 11' ప్రీమియర్ లీగ్ టి10 క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రాజరాజేశ్వరి జ్ఞాన పీఠం పీఠాధిపతి మూర్తి స్వామి పాల్గొన్నారు. ముందుగా క్రీడా మైదానం వద్ద చేరుకున్న పీఠాధిపతికి టోర్నమెంట్ నిర్వాహకులు రమేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. మూర్తి స్వామి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా టోర్నమెంట్ ను వీక్షించిన తర్వాత విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్లో ఫైనల్స్‌లో తలపడ్డ రచ్చ రంబోలా వైజాగ్ లెవెన్స్, చోట లెవెన్స్ లో విజేతగా నిలిచిన చోటా లెవన్స్ సభ్యులకు కప్పుతో పాటుగా లక్ష రూపాయల బహుమతినీ శ్రీ రాజరాజేశ్వరి జ్ఞానపీఠం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించి అందజేశారు. ఈ సందర్భంగా మూర్తి స్వామి మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకుడు దామినేడు పదవ వార్డు మెంబర్ రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ హాస్పిటల్స్ అధినేత కోడూరు బాలసుబ్రమణ్యం, డాలర్స్ గ్రూప్ ఇన్ చార్జి సోము, జట్టు కెప్టెన్ జశ్వంత్ వైస్ కెప్టెన్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూ దూర విద్యావిభాగ సంచాలకులుగా ఆచార్య వూకా రమేష్ బాబు

**విశాలాంధ్ర-తిరుపతి:** ఎస్వీ యూనివర్సిటీ దూర విద్యా విభాగ సంచాలకుడుగా (ఇంచార్జ్) ఆచార్య ఊకా రమేష్ బాబు నూ నియమించారు. ఆ మేరకు వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ దూరవిద్య పరీక్షలను త్వరగా నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. అదేవిధంగా 2024-25 సంబంధించి త్వరలో నోటిఫికేషన్ కూడా వచ్చేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయనను వర్సిటీ ఆచార్యులు ఎన్ సి రాయుడు, కిశోర్, పిసి వెంకటేశ్వర్లు, ప్రయాగ, కోఆర్డినేటర్ హరికృష్ణ యాదవ్, ఆనంద గౌడ్, గాలం దయ సాగర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## అంబరం అగస్తీశ్వరుని సంబరం

### అనుబంధ ఆలయాల్లో మహాశివరాత్రి వైభవం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయాల్లో ఈ సారి మహాశివరాత్రి ఉత్సవ వేడుక ఉట్టిపడింది. ప్రధాన దేవాలయానికి ఈశాన్యంలోనున్న అగస్తీశ్వరుని ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరిగాయి. పెద్దగుడి నుంచి ఉప ఆలయాల వరకు ఉత్సవ నిర్వహణకు అధికార యంత్రాగం ముందస్తు చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ ఉత్సవాలకు సంబంధించి నిర్వహించిన సమీక్షల ఫలితం అనుబంధ ఆలయాలు ఉత్సవ వైభవంతో వెలిగిపోయాయి. ప్రతియేటా శివరాత్రి అంటే ప్రధాన ఆలయంపైనే అధికారుల నుంచి పాలకుల వరకు ప్రధానంగా దృష్టి సారించడం జరిగేది. కానీ ఈ సారి ఉప ఆలయాలపై కూడా ప్రధానంగా దృష్టి సారించాలని నిర్ణయించి అందుకు ప్రత్యేకంగా ఇంచార్జిలను నియమించారు. అలంకరణల నుంచి ఉత్సవ నిర్వహణ వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఫలితంగా ఆయా ఆలయాల్లో మహాశివరాత్రి ఉత్సవ వైభవం ఉట్టి పడింది. దీంతో ఆయా గ్రామాల ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఈశాన్యంలో అగస్త్య మహాముని ప్రతిష్ఠించిన శివలింగమే ప్రస్తుతం అగస్తీశ్వరాలయంగా ప్రసిద్ధి చెందింది. తొట్టంబేడు మండలం పెద్దకన్నలి గ్రామంలో వెలసిన ఈ ఆలయంలో ఈ సారి మహాశివరాత్రి ఉత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి, కన్నలి ప్రవీణ్ రెడ్డి, గ్రామస్తులు కలిసి ఉత్సవ నిర్వహణలో కంకణబద్దులయ్యారు. ఉత్సవాలకు రెండు నెలల ముందు నుంచే ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించి ఎమ్మెల్యే నుంచి ఆలయ అధికారుల వరకు వినతులు సమర్పించారు. ఫలితంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ఈవో బాపిరెడ్డి స్వయంగా ఈ ఆలయాన్ని సందర్శించి అభివృద్ధికి హామీ ఇచ్చారు. మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేయించారు. మరింత అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. తర్వత ఉత్సవాల్లో సతీసమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం తరఫున పట్టువస్త్రాల ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్ల సేవలో పాల్గొన్న వారు ఇక్కడ పరమేశ్వరుడి మహత్యం తెలుసుకుని ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచి నిత్యం ప్రధాన దేవాలయంతో సమానంగా నిత్య కైంకర్యాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇక పట్టణంలోని బైపాస్ రోడ్డుకు అనుకుని ఉన్న ఆర్ధనారీశ్వరాలయం, బొక్కిసంపాళెంలోని కోదండరామేశ్వరాలయం, హరహర కోన, వేయిలింగాల కోనలలో వెలసిన శివాలయాలతోపాటు తదితర ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. ఇలా ఈ సారి ఉత్సవ వైభవం ఉట్టిపడడంతో ఆయా గ్రామాల్లో ప్రజల్లో హర్షాతీరేఖాలు వ్యక్తమయ్యాయి. సొంత గ్రామంలోనే శివరాత్రి వేడుక వైభవంగా నిర్వహించడంతో ఆయా ప్రాంతాల ప్రజలు సంబరపడిపోయారు. సొంత గ్రామంలో శివజాగారణ చేసి పాత రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఇకపై అగస్తీశ్వరాలయంలో జరిగే విధంగా ప్రతి అనుబంధ ఆలయంలో కూడా మూడు రోజులపాటు మహాశిరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. అందుకు అనుగుణంగా ఆయా ఆలయాలను అభివృద్ధి పరచి సందర్భనీయ స్థలాలుగా తీర్చిదిద్దాలనే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇదే జరిగితే అనుబంధ ఆలయాలు మహర్ధశను సంతరిం చుకుంటాయనడంతో ఎంటువంటి సందేహం లేదు.